www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -364 శనివారం 11 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నియోజకవర్గాల పెంపుతో దక్షిణాదికి తీరని నష్టం

- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్
- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్దికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10ప్రజావినికిడి**
జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా**మిగతా 2లో...**





# అందరి దృష్టి చర్చలపైనే

- నేడే అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య కీలక చర్చలు
- పటిష్టమైన భద్రత నడుమ పాకిస్తాన్ రాజధాని
- లెబనాన్‌పై ఆగని ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- హంగేరీ నుంచి ఇస్లామాబాద్‌కు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బృందం

**ఇస్లామాబాద్ : ఏప్రిల్ 10ప్రజావినికిడి**
శాంతి చర్చలకు ఇస్లామాబాద్ వేదికైంది. ఇప్పుడు అందరి దృష్టి చర్చలపైనే ఉంది. శుక్రవారం నాడే చర్చలు ప్రారంభమవుతాయని తొలుత ప్రకటించినా ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా శనివారం జరుగుతున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తున్నందున ఇరాన్ ప్రతినిధి బృందం శుక్రవారం బయలుదేరలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ హంగేరీ నుండి ఇస్లామాబాద్‌కు పయనమయ్యారు. అంతకు ముందు జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో మీడియాతో మాట్లాడుతూ "మేము సానుకూల చర్చలు జరపడానికి ప్రయత్నిస్తున్నాం, **మిగతా 2లో...**

# యూపీలో పడవ బోల్తా... 10 మంది యాత్రికులు మృతి..

- ప్రధాని మోదీ దిగ్భ్రాంతి-మధురలోని యమునా నదిలో పడవ బోల్తా
- 14 మందిని కాపాడిన సహాయక బృందాలు



# ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

- అన్నా.. నన్ను దేవుడే పంపిండు...
- మీతో కలిసి పని చేయమని చెప్పిండు
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకరించిన కెసిఆర్



2లో.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా
- మండిపడ్డ మంత్రి సీతక్క



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 10ప్రజావినికిడి**
అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.**మిగతా 2లో...**

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు



5లో.

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమీషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

# సవాళ్లను స్వీకరించండి

- బెంగళూరు గ్రీన్‌వుడ్ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో మంత్రి లోకేశ్
- సవాళ్లను స్వీకరించి లక్ష్యంపై దృష్టి పెట్టాలని యువతకు సూచన
- షార్ట్ కట్ల ప్రపంచంలో నైతికతే గొప్ప బలమని ఉద్బోధ



**ఏప్రిల్ 10ప్రజావినికిడి**
యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలని, ట్రెండ్‌ను అనుసరించకుండా నిర్దిష్ట లక్ష్యంపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బెంగళూరులోని సర్జాపూర్‌లో ఉన్న గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ (గ్రేడ్-12) 2026 **మిగతా 2లో...**

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

- లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి నేత కేశాలు
- ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయారన్న డీజీపీ
- తెలంగాణలో నలుగురు మావోయిస్టులు మాత్రమే మిగిలిపోయారని వెల్లడి



# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, ఏప్రిల్ 10ప్రజావినికిడి**
:- ప్రతిపక్షానికి9 చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ8 నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసిన భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వం ని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. **మిగతా 2లో...**



# ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ

**గజ్వేల్, ఏప్రిల్ 10ప్రజావినికిడి** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ



నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

# లొంగిపోయిన 42 మంది మావోయిస్టులు..

## కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ డీజీపీ

**ఏప్రిల్ 10ప్రజావినికిడి**



తెలంగాణలో మావోయిస్టుల కార్యకలాపాలు క్రమంగా తగ్గుముఖం పదుతుండగా, తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 42 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి ఈరోజు జనజీవన స్రవంతిలోకి చేరారు. లొంగిపోయిన వారిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ స్థాయి కలిగిన కేశాలు వంటి కీలక నేతలు ఉండటం విశేషం. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంలోనే మొత్తం 763 మంది మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి ప్రభుత్వానికి లొంగిపోయారని వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల కూంబింగ్ కార్యకలాపాలు ముమ్మరం కావడంతో, తమ రక్షణ కోసం మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారేనని, తెలంగాణకు చెందిన వారు కేవలం ఒక్కరే ఉన్నారని డీజీపీ స్పష్టం చేశారు. ఒకప్పుడు సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీల్లో తెలంగాణ వాసుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని, కానీ ప్రస్తుతం ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. సెంట్రల్ కమిటీలో 11 మంది నుంచి ఇద్దరు, స్టేట్ కమిటీలో 24 మంది నుంచి కేవలం ఇద్దరు మాత్రమే మిగిలారని, వారు కూడా త్వరలోనే లొంగిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన 42 మందికి పునరావాస ప్యాకేజీ కింద రూ. 1.93 కోట్ల నగదును అందజేయడంతో పాటు, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక ఆరోగ్య కార్డులను కూడా జారీ చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పునరావాస అవకాశాలను అందిపుచ్చుకుని, అడవి బాట పట్టిన వారంతా తిరిగి రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సవాళ్లను స్వీకరించండి

**మొదటిపేజీ తరువాయి**

గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.షార్ట్‌కట్‌లతో నిండిన ప్రస్తుత ప్రపంచంలో నైతికతే గొప్ప బలమని లోకేశ్ అన్నారు. "కేవలం ఏం నేర్చుకున్నారన్నది కాకుండా, ఎలా ఆలోచిస్తున్నారనేదే అత్యంత ముఖ్యం. ఎవరూ చూడనప్పుడు మనం ఎలా ప్రవర్తిస్తామో అదే మన నిజమైన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది" అని విద్యార్థులకు హితవు పలికారు. లక్ష్య సాధనలో పట్టుదలతో ఉండాలని, ఎదురయ్యే అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవాలని సూచించారు.ఈ పర్యటన సందర్భంగా మంత్రి లోకేశ్ కీలక ప్రకటన చేశారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోందని, త్వరలోనే ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతోందని వెల్లడించారు. గ్రీన్‌వుడ్ హై స్కూల్ అంతర్జాతీయ స్థాయిలో పౌరులను (గ్లోబల్ సిటిజన్స్) తయారు చేస్తుండటం గర్వకారణమని ఆయన ప్రశంసించారు.అంతకుముందు, పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్ కు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్కూల్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆర్ట్ గ్యాలరీ, తరగతి గదులను సందర్శించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన లోకేశ్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

# యూపీలో పడవ బోల్తా... 10 మంది మృతి...



ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. బృందావన్‌లోని కేశీఘాట్ వద్ద యమునా నదిలో యాత్రికులతో వెళుతున్న పడవ బోల్తా పడటంతో 10 మంది మృతి చెందారు. మరో 14 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.వివరాల్లోకి వెళితే, పంజాబ్‌కు చెందిన సుమారు 30 మంది యాత్రికులు శుక్రవారం మధ్యాహ్నం పడవలో యమునా నదిలో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పడవ అదుపుతప్పి నదిపై ఉన్న ఫ్లోటింగ్ పాంటూన్ వంతెన (పైపా బ్రిడ్జి)ను ఢీకొట్టింది. దీంతో పడవ ఒక్కసారిగా నీటిలో మునిగిపోయింది. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక గజ ఈతగాళ్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు 14 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించగా, 10 మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు యమునా నదిలో తీవ్రంగా గాలిస్తున్నాయి.ఈ దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం యోగి అధికారులను ఆదేశించారు. స్థానిక యంత్రాంగం బాధితులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

.

కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# అందరి దృష్టి చర్చలపైనే

**మొదటిపేజీ తరువాయి**

ఇరానీయులు చిత్తశుద్ధితో చర్చలకు సిద్ధంగా ఉంటే, మేము కూడా తప్పకుండా స్వాగతిస్తాం," అని అన్నారు. మరోవైపు వాన్స్ ప్రకటన అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ ట్రూత్‌లో "ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పున్ణప్రారంభం" అని పోస్ట్ చేయడం గమనార్హం.

### ఆంక్షల నడుమ ఇస్లామాబాద్

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ కొనసాగుతున్న నేపథ్యంలో నేడు అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు జరగనున్నాయి. దీంతో అందరి దృష్టి ఇస్లామాబాద్‌పై నిలిచింది. అక్కడ ఇప్పటికే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు జరిగాయి. పోలీసులు, మిలిటరీ, స్పెషల్ సర్వీస్ కమాండోలు నగరాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ముఖ్య రహదారులు, ప్రభుత్వ భవనాల వద్ద భద్రతా దళాలు గస్తీ కాస్తున్నాయి. నగరంలోని రెడ్ జోన్ ప్రాంతం కఠిన భద్రత కింద ఉంది.

### సాధారణ వాహనాలకు నో ఎంట్రీ

పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హౌటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలు ఉన్న రెడ్ జోన్ ప్రాంతంలోని రహదారులు సాధారణ వాహనాలకు పూర్తిగా మూసివేశారు. పోలీసు బలగాలు నగరవ్యాప్తంగా చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశాయి. అధికార ప్రతినిధుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నారు. ఈ కీలక చర్చల ముందు ప్రజల ప్రజల రాకపోకలు తగ్గించేందుకు గురువారం, శుక్రవారం రోజులను ప్రభుత్వ సెలవులుగా ప్రకటించారు. పాఠశాలలు, దుకాణాలు మూతబడ్డాయి. కొద్ది చోట్ల మాత్రమే పరిమిత కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

### లెబనాన్‌పై ఆగని ఇజ్రాయిల్ దాడులు

ఒకవైపు చర్చల ప్రకియ జరుగుతుండగా, మరోవైపు ఇజ్రాయిల్ బరితెగించి లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తుంది. దక్షిణ లెబనాన్‌లో కార్వాష్ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటూ ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. అయితే అమెరికా-ఇరాన్ మధ్య కీలక చర్చల నేపథ్యంలో ఇజ్రాయిల్ తీరు ఆందోళనను కలిగిస్తున్నది. వారాల కాల్పుల విరమణ ప్రకటన వచ్చిన తర్వాత కూడా ఇజ్రాయిల్ దాడులకు తెగబడటం చర్చలకు ఆటంకంగా మారుతుందని పలుదేశాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నాయి. అయితే ప్రతినిధి బృందం ఇంకా పాకిస్తాన్‌కు బయలుదేరలేదు. కాల్పుల విరమణ అనేది లెబనాన్ విషయంలో వర్తించదని ఇజ్రాయిల్ వాదిస్తోంది. కాగా అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ తన బృందంతో హంగేరీ నుంచి ఇప్పటికే ఇస్లామాబాద్‌కు బయలుదేరారు.

### భద్రత కట్టుదిట్టం

పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మోహిసిన్ నక్వీ.. అమెరికా రాయబారికి పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 30 మంది సభ్యులతో కూడిన అమెరికా బృందం ఇస్లామాబాద్‌కు చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలిచింది. అయితే ఈ కీలక సమావేశాన్ని నిర్వహించే హోటల్ సెరీనా వద్ద భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ హోటల్‌ను ఉన్నతస్థాయి దౌత్య సమావేశాలకు వేదికగా ఉపయోగిస్తారు. కాగా వైట్ హౌస్ మాజీ ప్రెస్ సెక్రెటరీ ఎరీ ఫ్లీషెర్ ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు.

అయితే గగనతల భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్ 1ఎల్-78 ట్యాంకర్లు, సి-130 విమానాలను మోహరించింది. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ ప్రాంతం మీదుగా పాకిస్తాన్ యుద్ధ విమానాలు గస్తీ కాస్తున్నాయి. ఇవి ఇరాన్ ప్రతినిధి బృందం ప్రయాణించే విమానానికి భద్రత కల్పిస్తున్నాయి.

# నియోజకవర్గాల పెంపుతో దక్షిణాదికి తీరని నష్టం

**మొదటిపేజీ తరువాయి**

. హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది.

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అఖిల భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

---------------

# పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు





అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శనివారం 11 ఏప్రిల్ 2026

# వైజాగ్ లో అంధ విద్యార్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ..!





**వైజాగ్,(ప్రజావినికిడి):** స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, పసుపులేటి రవికాంత్ ఆర్థిక సహకారంతో,వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు పసుపులేటి భరద్వాజ్, రాజకుమారి జ్ఞాపకార్థం, శుక్రవారం సాయంత్రం, విశాఖపట్నంలోని,ఎందాడలో ఉన్న,ప్రభుత్వ అంధుల బాలికల పాఠశాల విద్యార్థులకు, నిత్యవసర సరుకుల్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాత పసుపులేటి రవికాంత్ మాట్లాడుతూ,గత కార్యక్రమాలకు తాము సహకారం అందించినప్పటికీ, ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయామని,తొలిసారిగా తాము ట్రస్ట్ సేవా కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనడం, ఆనందంగా



ఉందన్నారు. మున్ముందు,ట్రస్ట్ నకు,తమ వంతు సహాయ, సహకారాలు కొనసాగిస్తామని రవికాంత్ చెప్పారు. స్పందించే హృదయాలు గ్రూపు అడ్మిన్, శ్రీమతి దేవి సుకన్య మాట్లాడుతూ, ఏటా,తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం,వివిధ సేవా కార్యక్రమాల ద్వారా, తల్లిదండ్రుల జ్ఞాపకాలు,ఒక బాధగా కాకుండా, వారు చూపిన ప్రేమ, వాత్సల్యాలను, ఇలా అందరితో పంచుకోవడం, మహాదానందంగా ఉందన్నారు. ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలను అత్యంత ఆసక్తితో ఆప్యాయతతో నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస ప్రసాద్ కు, కృతజ్ఞతలు అన్నారు.ఈ కార్యక్రమంలో 40 మంది బాలికలకు, పాఠశాలకు, పదివేల రూపాయల విలువ కలిగిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్లు వైజాగ్ ట్రస్ట్ ప్రతినిధి దుడ్డు వీర్రాజు చెప్పారు. గత ఆరు సంవత్సరాలుగా, ఇలాంటి సేవా కార్యక్రమాలకు, ఆర్థికంగా చేయూతనిస్తున్న, పసుపులేటి రవికాంత్ నకు, ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్వేత, మౌనిక,సరయు పాల్గొన్నారు.

# మాటిచ్చితో రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే శంకర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి)**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపల్ లో రెండు వస్తా రేషన్ బియ్యం ఇస్తా మాటిచ్చి రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి,రేషన్ బియ్యం ఇప్పించిన ఘనత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి దక్కింది.రెండు రోజుల క్రితం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి రేషన్ కార్డ్ కోసం ఎమ్మెల్యేను కోరింది.స్పందించిన ఎమ్మెల్యే ఒక్కరోజులోనే మహిళకు రేషన్ కార్డు మంజూరు చేయటంతో పాటు రేషన్ బియ్యాన్ని సైతం పంపిణీ చేశారు.రేషన్ కార్డు ఇప్పిస్తానని మహిళకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం రేషన్ కార్డు ఇప్పించారు.రేషన్ కార్డు అందజేసి సన్న బియ్యం అందించిన ఎమ్మెల్యేకు వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా కొత్తూరు పట్టణానికి ఎద్దుల లీలావతి కి కూడ హామీఇచ్చిన రెండు రోజుల్లో రేషన్ కార్డు మంజూరు చేయించి బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్స్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్,చంద్రకళ రాజేందర్ గౌడ్,మాజీ సర్పంచి జగన్,ఏనుగు జనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య,ఇందూరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు ఆంజనేయులు గౌడ్,గోవింద్ నాయక్,రాజశేఖర్ రెడ్డి,మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజేశ్వర్,సీనియర్ నాయకులు చిల్కామర్రి నరసింహ, నరసింహ గౌడ్,దేవేందర్ గౌడ్,రాములు గౌడ్,యువ నాయకులు శివకుమార్ గౌడ్, పెంటయ్య యాదవ్,కొండారెడ్డి సుమన్,విక్రమ్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# 8 వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్

# ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ లో 8 వార్డు ఆర్టీసీ కాలనీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఆధ్వర్యంలో,ఎం.ఎల్.హెచ్.పి వైద్యాధికారి డాక్టర్ సాదిక్ అహ్మద్ 8వ వార్డు ప్రజలకు ఫ్రీ హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును 8వ వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఇక్కడ అందరికీ బిపి పరీక్షలు, షుగర్ పరీక్షలు ఫ్రీగా చేసి,వచ్చిన వారందరికీ కావలసిన యొక్క మందులు ఫ్రీ అందిస్తారని తెలియజేశారు.హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలందరూ కూడా ఆరోగ్యానికి కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం,ఆరోగ్యం ఉంటేనే అన్ని పనులు చేసుకోవచ్చని తెలియజేస్తూ,ప్రజలందరూ కూడా ప్రతిరోజు ఎక్సర్సైజులు చేస్తూ, మంచి ఆకుకూరలు,పండ్లు, కూరగాయలు,మంచి హారం భుజించాలని చెప్పారు.హెల్త్ క్యాంపు దగ్గరికి వచ్చిన మహిళలందరికీ హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ఇప్పుడు మన తెలంగాణ ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సినేషన్ 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరముల అమ్మాయిలకు వ్యాక్సినేషన్ ఇస్తుంది అని,ఈ వ్యాక్సిన్ మహిళలలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది అని,ఇలాంటి వ్యాక్సిన్ మన భారత ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వము ఫ్రీగా ఇస్తుందని తెలియజేశారు.ఈ వ్యాక్సిన్ బహిరంగ మార్కెట్లో దాదాపు 6వేల నుంచి 8 వేల రూపాయల ఖరీదు ఉంటుందని, ఈ వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం ఫ్రీగా ఇస్తున్నందున అందరూ కూడా మీ యొక్క పిల్లలకు మీ చుట్టుపక్కల ఉన్న విద్యార్థినిలకు ఇట్టి విషయాన్ని తెలియపరచాలని హెల్త్ ఎడ్యుకేటర్ జై శ్రీనివాసులు చెప్పారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,స్థానిక కౌన్సిలర్ బిఎస్ సుధీర్,కౌన్సిలర్లు పెంటయ్య,బచ్చలి నరేష్ సంతోషి బాయి,మురళీమోహన్(అప్పి),డాక్టర్ సాదిక్ అహ్మద్ ,జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్,ఏఎన్ఎం రమాదేవి,కవిత,
శాశీతమ్మ,కత్తి చంద్రశేఖర అప్ప తంగళ్ళపల్లి శంకర్,సయ్యద్ ఖదీర్,రమేష్, కౌన్సిలర్లు సుదీర్,ఎస్పీ శివ మరియు ఆశలు,తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల కోసం ఫ్రీ హెల్త్ క్యాంప్



**ప్రజావినికిడి ,(హిమాయత్ నగర్):**
హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని మినా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత హెల్త్ క్యాంప్‌ను తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ప్రారంభించారు.ఈ హెల్త్ క్యాంప్ నేడు (ఏప్రిల్ 11)న కొనసాగుతుంది.
ఈ సందర్భంగా యాత్రికులకు జనరల్ హెల్త్ చెకప్‌తో పాటు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మెడికల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.హజ్ యాత్రకు వెళ్లే వారికి ముందస్తు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ, కరోనా కాలంలోనూ మినా ఆస్పత్రి విశేష సేవలు అందించిందని, మైనారిటీలకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా మినా ఆస్పత్రి మంచి పేరు సంపాదించిందన్నారు.హజ్ యాత్రికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడికల్ కిట్లు అందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.మినా ఆస్పత్రి ఆధునిక సదుపాయాలతో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, మేటర్నిటీ, ఎమర్జెన్సీ,ట్రామా కేర్,ఐసీయూ వంటి విభాగాల్లో సమర్థవంతమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు.ఆస్పత్రి ఛైర్మన్ హైదయతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో రోగులకు అందుబాటు ఖర్చులో మెరుగైన చికిత్స అందిస్తున్నారని, ఆప్తాల్మాలజీ (ఐ కేర్)విభాగంలో డాక్టర్ హిదయతుల్లా ఖాన్,డాక్టర్ బాసిత్ హుస్సేన్, గైనకాలజీ విభాగంలో డాక్టర్ సోహెబా షుకూర్, జనరల్ మెడిసిన్ విభాగంలో డాక్టర్ జవాద్ విశేష సేవలు అందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మినా ఆస్పత్రి ఛైర్మన్ హైదయతుల్లా ఖాన్,డైరెక్టర్ షోయబా షుకూర్ తదితరులు పాల్గొన్నారు.
రిజిస్ట్రేషన్ కోసం ఆసక్తి గల యాత్రికులు 040-35262700, 040-35262701, 7396084445, 7396084446 నెంబర్లను సంప్రదించవచ్చని నిర్వాహకులు వెల్లడించారు. క్యాంప్‌కు హాజరయ్యే రిజిస్టర్డ్ హజ్ యాత్రికులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారుద

# పల్లె లో రహదారుల నిర్మాణమే లక్ష్యం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో పల్లె రహదారులకు ప్రాణం పోయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.రూ.5 కోట్లతో కొత్తూరు మండలంలోని రెడ్డిపాలెం కమాన్ నుంచి అక్కివానిగూడ వరకు డబల్ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ రహదారులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దేందుకు హెచ్ఎండిఏ ద్వారా రూ.80 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు.దీని ద్వారా పూర్తిస్థాయిలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గ్రామీణ రహదారులను బాగు చేస్తున్నామని,పాలు రహదారులను డబల్ రోడ్లుగా మారుస్తున్నామని ఆయన వెల్లడించారు.
అదేవిధంగా నియోజకవర్గంలో వర్షాకాలం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రూ.25 కోట్లతో వంతెనలను బాగు చేస్తున్నట్లు వెల్లడించారు.అందరి సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే పోట్లాడాలని,అభివృద్ధి సమయంలో ప్రతిపక్షాలు కూడా తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా రహదారులు,మౌలిక సదుపాయాలు,తాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉండి వారికి అన్ని విధాల సహకరించడమే తన ముందున్న లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.

# రెడ్డిపాలెం కమాన్ నుంచి అక్కివానిగూడ వరకు డబల్ రోడ్డు నిర్మాణం



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో పల్లె రహదారులకు ప్రాణం పోయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.రూ.5 కోట్లతో కొత్తూరు మండలంలోని రెడ్డిపాలెం కమాన్ నుంచి అక్కివానిగూడ వరకు డబల్ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ రహదారులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దేందుకు హెచ్ఎండిఏ ద్వారా రూ.80 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు.దీని ద్వారా పూర్తిస్థాయిలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గ్రామీణ రహదారులను బాగు చేస్తున్నామని,పాలు రహదారులను డబల్ రోడ్లుగా మారుస్తున్నామని ఆయన వెల్లడించారు.
అదేవిధంగా నియోజకవర్గంలో వర్షాకాలం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రూ.25 కోట్లతో వంతెనలను బాగు చేస్తున్నట్లు వెల్లడించారు.అందరి సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే పోట్లాడాలని,అభివృద్ధి సమయంలో ప్రతిపక్షాలు కూడా తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా రహదారులు,మౌలిక సదుపాయాలు,తాగునీటి విషయంలో ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉండి వారికి అన్ని విధాల సహకరించడమే తన ముందున్న లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# శిథిలావస్థలో చంద్రు పట్ల పాఠశాల వంటగది

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్ సంధ్యారాణి,





**వాజేడు,ఏప్రిల్ 11,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చంద్రుపట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అనుముల సంధ్యారాణి ఎంపీయుపిఎస్ చంద్రుపట్ల ప్రభుత్వ పాఠశాలని సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఇటీవలే పాఠశాల భవనాలకి నూతనంగా వేసిన పెయింటింగ్ పనులను రిపేర్ చేసిన హ్యాండ్ పంపు పనితీరును పరిశీలించడం జరిగినది. పాఠశాలలో మధ్యాహ్న భోజన పనితీరును పర్యవేక్షించి వంటల నాణ్యత గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వంటవారితో మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, మాట్లాడుతూ పాఠశాలలో వంట షెడ్ శిథిలావస్థ లో ఉన్నదని దానికి తగిన మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని వర్షాకాలంలో వంటలు వండే క్రమంలో చాలా ఇబ్బందిగా ఉంటుందని ఈ ఎండాకాలంలోనే మరమ్మతులు చేపిస్తే బాగుంటుందని సర్పంచ్ ని కోరడం జరిగింది.దీనికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్ మాట్లాడుతూ త్వరలోనే గ్రామపంచాయతీలో చర్చిస్తామని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బిక్షపతి,నజీమ్ బాబ గ్రామపంచాయతీ కారోబార్ గణపతిరావు, దుర్గం నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు దోమలతో ఇబ్బందులు

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** ఎల్బీనగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన పాగింగ్ యంత్రాలను ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నియోజకవర్గ ప్రజలు దోమల వల్ల అనేక ఇబ్బందులు గురవుతున్నారు అని గుర్తించి దోమలపై యుద్ధం అనే నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా నా పిలుపు మేరకు నా యొక్క అభిమానులు తమ,తమ స్వంత నిధులతో ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేసి నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాల్లో సాయంత్రం పూట ఫాగింగ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. గత భారస ప్రభుత్వంలో కేటీఆర్ గారి సూచనల మేరకు ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది.అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వందలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదిలి లార్వాను మింగేయడం జరిగింది.అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు.కానీ ప్రస్తుతం ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుంది.ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న హులుకులేదు పలుకులేదని అన్నారు.ప్రస్తుతం ఉదయం సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా,డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు అని అన్నారు.అలాగే నోరు తెరిస్తే నోట్లోకి దోమలు పోతున్నాయి అని అన్నారు.ఇప్పటికి కూడా ఆయిల్ బాల్స్ మరియు గంబుజియా చేపల ప్రస్తావన ఎక్కడ లేకుండా ఇట్టి ప్రభుత్వం నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తుందని అన్నారు.గత కొన్ని రోజులుగా సుధీర్ రెడ్డి గారు దోమలపై యుద్ధం కార్యక్రమం చేయడం వల్ల ఇట్టి ప్రభుత్వంలో చలనం వచ్చి డివిజన్ కు ఒక్కో ఫాగింగ్ యంత్రం కేటాయించడం జరిగిందన్నారు.ఇదంతా సుధీర్ రెడ్డి



గారు చేసిన పోరాట పటిమ వల్లే సాధ్యమైందని ప్రజలందరూ సంతోషిస్తున్నారు.ఇట్టి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మరియు పలువురు డిప్యూటీ కమీషనర్లు,ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిడిని సమర్ధవంతంగా జయించవచ్చు

## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ









**ఏప్రిల్ 10ప్రజావినికిడి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో హెల్త్ వీక్ లో భాగంగా శనివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవం గౌరవనీయులైన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారు రహదారులు మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా గారు పాల్గొని ప్రజలు నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి మాట్లాడుతూ, నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి,అనారోగ్య సమస్యలకు యోగా ఒక సమగ్ర పరిష్కారమని అన్నారు.యోగా సాధన ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిత్యజీవితంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవన శైలి సంబంధిత వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. యోగా కేవలం వ్యాయామ పద్ధతి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానమని, దీన్ని ప్రతిరోజూ ఆచరించడం ద్వారా శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత లభిస్తాయని అన్నారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడమే కాకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడం వల్ల వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి సానుకూల ప్రభావం ఉంటుందని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు జిల్లాలో యోగా పట్ల అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని



అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ మెడికల్ , హెల్త్ శ్రీమతి క్రిస్టినా చోగ్తూ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ,హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి జిల్లాఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ షీబా హయత్ డాక్టర్ పూనం డిపిఓ అక్రమ్ మరియు అధికారులు సిబ్బంది విద్యార్థులు

# త్వరలో షాద్ నగర్ మున్సిపాలిటీ ఇంటికి ఇంటికి పిఎన్జీ గ్యాస్ కనెక్షన్

## షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**షాద్ నగర్,(ప్రజావినికిడి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ 23వార్డులో షాద్నగర్ మున్సిపాలిటి డిపిఎల్జీ ( డొమెస్టిక్ పైపుడ్ నేచురల్ గ్యాస్ ) అండర్ గ్రౌండ్ గ్యాస్ పైప్ లైన్ సిస్టమ్ ఏర్పాటులో భాగంగా పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ, గ్యాస్ పిఎంజి కనెక్షన్ బరువున్న సిలిండర్లతో ఇబ్బంది పడకుండా,నేరుగా పైపు ద్వారా మీ వంటింటికి సురక్షితమైన గ్యాస్ సరఫరా. అత్యంత భద్రతా ప్రమాణాలతో, 24/7 అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య,కాలనీ వాసులు,కల్వ యాదగిరి,శేఖర్,అగ్గనూర్ నందు,కాపర్తి ప్రవీణ్,కైలాష్ నాథ్,పానుగంటి వెంకటేష్, మల్లేష్,రాకేష్, మాధవచారి,గంతల శివ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదొడ్డిలో అదనపు ట్రాన్స్ఫార్మర్ బిగించిన విద్యుత్ శాఖ



**వాజేడు, ఏప్రిల్ 11,(ప్రజావినికిడి):** మండలంలోని అన్ని గ్రామాలలో నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విద్యుత్ శాఖ ఎస్ఇ ఎ ఆనందం పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం గుమ్మడిదొడ్డి గ్రామంలో క్రొత్తగా రెండు 25, కెవిఎ 1-ఫేస్ ట్రాన్స్ఫర్మర్ ఇప్పగుడెం గ్రామంలో 25 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోడెబోయిన భరత్ కుమార్, వార్డు సభ్యులు, ములుగు డిఈ పులుసం నాగేశ్వరరావు,ఏటూరు నాగారం డిఈ పురుషోత్తం, వాజేడు ఏఈ అర్షద్ అహ్మద్,ఎఎల్ఎం, రాజేందర్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

## ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్

## హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి



**హైదరాబాద్, ఏప్రిల్ 10ప్రజావినికిడి** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ.8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

------

# గల్ఫ్ నుంచి తెలుగు వారి కోసం ఫ్లైట్

## ముందుకు వచ్చిన జజీర ఎయిర్ లైన్స్




**విజయవాడ, ఏప్రిల్ 10ప్రజావినికిడి** పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన తెలుగువారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. యుద్ధానికి రెండు వారాల పాటు విరామం లభించడంతో సౌదీ అరేబియాలోని దమ్మామ్ నుంచి, విజయవాడ మధ్య రిలీఫ్ ఫ్లైట్స్ నడపడానికి జజీరా ఎయిల్‌లైన్స్ సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 29 వరకు ఆ ప్రత్యేక సర్వీసులు నడపనుంది. ఈ మేరకు విజయవాడ విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాటు స్లాట్‌ను బుక్ చేసుకుంది. సోమ, బుధ, శుక్రవారాల్లో ఆ విమానాలు నడుస్తాయి. ఎయిర్‌పోర్టు అధికారులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విజయవాడ, దమ్మామ్‌ల మధ్యనే విమానాలు నడుస్తాయి. దమ్మామ్‌కు చేరాక అక్కడి నుంచి కువైట్‌కు కూడా ఈ సర్వీసులు వెళ్లనున్నట్టు తెలుస్తోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# "ప్రజలందరి సమానత్వం కోసం పోరాడిన యుగపురుషుడు మహాత్మ జ్యోతిబాఫూలే"..!

## నేడే మహాత్మ జ్యోతిరావు ఫూలే 200 వ జయంతి.

**ఏప్రిల్ 10ప్రజావినికిడి**

భారతదేశంలో యుగ పురుషుడైన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి ఉత్సవాలు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11 న దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుంది. భారతీయ సామాజిక సంఘసంస్కర్త మహిళ విద్యా ప్రదాత, కుల వివక్ష వ్యతిరేక ఉద్యమకారుడు, ఆలోచనాపరుడు, కార్యకర్త, ఆయన తన జీవితాన్ని కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు అణగారిన వర్గాల కోసం, మహిళల కోసం, మరియు నిమ్న కులాల వారి హక్కుల కోసం వాదించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన జ్యోతిరావు మహాత్మా ఫూలే 1827 వ సంవత్సరంలో ఏప్రిల్ 11 న మహారాష్ట్ర ,పూణేలో జన్మించారు. ఆధునిక భారత దేశ సమాజంలో అందరికంటే గొప్ప శూద్రుడు హిందూ సమాజంలో అగ్రకులాల వారి క్రింద బానిసలుగా బతుకుతున్న కింది కులాల వారిలో తమ బానిసత్వం పట్ల ఆయన చైతన్యం రగిలించారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించుటకు భారతదేశానికి అతి ముఖ్యమైన మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రకటించుకున్నారు. అయితే మహాత్మ ఫూలే "దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాలలాంటి" వాళ్లు అని చెప్పాడు మహాత్మ ఫూలే. ఆయన ఒక భారతీయ గొప్ప సంఘసంస్కర్త, రచయిత, పేద కార్మికులు, మహిళలతో సహా ప్రజలందరికీ సమానత్వం కోసం పోరాడిన యోధుడు. ఆయన హిందూ కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవస్థ ప్రజలను వారు పుట్టిన సామాజిక వర్గాన్ని బట్టి వేరుచేసి వర్గీకరిస్తుంది. కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న శూద్ర కులాలు అంటే చేతి వృత్తుల వారు మరియు కూలీలు అదేవిధంగా నేడు షెడ్యూల్డ్ కులాలు లేదా దళితులు అనే పిలువబడుతున్న సమూహాలు ఎదుర్కొంటున్న వివక్షను మహాత్మ ఫూలే తీవ్రంగా ఆ రోజుల్లో ఖండించారు. భారతదేశంలో అగ్రవర్ణ బ్రాహ్మణులకు ఎవరు ఆధీనంలో ఉండని ఒక నూతన సామాజిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని మైన ఆకాంక్షతో ఆయన ఒక ఉద్యమానికి నాయకత్వం వహించారు. మహాత్మ ఫూలే మహిళల హక్కుల కోసం కూడా పోరాడారు. సామాజిక మార్పు తీసుకురావడానికి విద్య అత్యవసరం అని నమ్మి ఆయన బాలికల కోసం మరియు నిమ్న కులాల పిల్లల కోసం పాఠశాలలను



స్థాపించారు. భారతదేశంలోని సాంప్రదాయ సామాజిక వర్గాలలో అత్యంత నిమ్న మైన శూద్ర సామాజిక వర్గంలోని మాలి కులానికి చెందిన వారు. ఫూలే చిన్నతనములో ప్రతిభావంతుడైన విద్యార్థి , కానీ మాలి పిల్లలలో ఉన్నత విద్యను అభ్యసించడం అసాధారణం మాలి కుటుంబాలకు చెందిన అనేక ఇతర పిల్లలలాగే మహాత్మ ఫూలే కూడా చిన్న వయసులోనే తన చదువును మానేసి స్వయంగా పనిచేయడం ప్రారంభించారు. అయితే మహాత్మ ఫూలే వారి ఇంటి ప్రక్కల ఉన్న పొరుగువారిలో ఒకరు, తన కుమారుడుని పాఠశాలకు పంపమని అతని తండ్రిని ఒప్పించడంలో సహాయపడ్డారు. ఆనేపథ్యంలో 1840 వ దర్శకములో మహాత్మ ఫూలే పూణేలో స్కాటిస్ క్రైస్తవ మిషనరీలు నడుపుతున్న ఒక మాధ్యమిక పాఠశాలలో చదివాడు. జ్యోతిబాఫూలే అక్కడ తెలుసుకున్న చారిత్రక ఉద్యమాలు మరియు ఆలోచనపరుల నుండి సంపూర్ణ ప్రేరణ పొందాడు. వారిలో 1791వ సంవత్సరంలో థామస్ పైనే రచించినటువంటి రైట్స్ ఆఫ్ మ్యాన్ (మానవ హక్కులు) ఈ పుస్తకము చాలా ప్రభావితం చేసినది. అదేవిధంగా అమెరికాలోని స్వాతంత్ర్య మరియు బానిసత్వ వ్యతిరేక ఉద్యమాల నుండి చాలా విషయాలు నేర్చుకున్నారు.

గౌతమ బుద్ధున్ని మరియు యోగి కవి అయిన కబీర్ రచనలు ఆయన యొక్క బోధనలు నుండి కూడా ప్రేరణ పొందాడు. ప్రజలందరి సమానత్వం కోసం పోరాడిన యుగపురుషుడు, మహాత్మ జ్యోతిబాఫూలే ప్రజలను తన ఇంటికి నిరంతరము ఆహ్వానించేవారు.

### విద్య ద్వారా సమానత్వం,చదువే అన్ని సమస్యలకు పరిష్కారం అన్న మహోన్నతుడు ఫూలే

1848 వ సంవత్సరంలో మహాత్మ ఫూలే ఒక అగ్రవర్ణ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన తన స్నేహితుని వివాహానికి ఆహ్వానించబడ్డాడు. పెళ్ళికొడుకు బంధువులు ఆయన నిమ్న కులానికి చెందిన వాడు కనుక ఆయన నేపథ్యాన్ని చూసి ఎగతాళి చేస్తూ అవమానించడంతో దాంతో ఆయన ఆవివాహ వేడుక నుండి తిరిగి వెళ్లిపోయారు. అప్పుడు ఈ సంఘటన ద్వారా కుల వ్యవస్థలోని అన్యాయాల పట్ల ఆయన కళ్ళు తెరిపించింది ఈ వ్యవస్థ పట్ల తిరుగుబాటు చేయుటకు కఠినమైన అంకుటిత దీక్షతో తిరుగుబాటుకు పూనుకున్నాడు. ఈ కుల వ్యవస్థ అనేది విదేశీ శక్తులు భారతదేశంలో ప్రవేశపెట్టిన ఒక పరాయి వ్యవస్థ అని మహాత్మ ఫూలే వాదించారు. ఆ రోజుల్లో బాలికలు అభ్యసించడం అత్యంత అరుదు. భారతదేశంలో బాలికలు చదువుకు దూరంగా ఉన్న కాలంలో మొట్టమొదటిసారిగా 1848 వ సంవత్సరములో ఆయన పూనే లో నిమ్న కులాల బాలికల కోసం ఒక మార్గదర్శక పాఠశాలను ప్రారంభించారు. ఆయన తన భార్య సావిత్రిబాయి ఫూలే కు ఇంట్లోనే విద్యను స్వయంగా తానే నేర్పించారు. మరియు ఆమె ఆ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా మారింది ఆ తర్వాత కొన్ని సంవత్సరాలలో ఫూలే దంపతులు బాలికల కోసం మరిన్ని పాఠశాలలను స్థాపించడం జరిగింది.

### సామాజిక సమానత్వం కోసం సత్యాన్వేషణ

సామాజిక సంస్కర్త సాంస్కృతిక విప్లవోద్యమకారుడు మహాత్మ ఫూలే. ఆధునిక కాలంలో దేశంలో సామాజిక వర్గాల నుంచి సంస్కరణ ఉద్యమాలను నడిపించిన వారిలో ఆధ్యుడు జ్యోతిబాఫూలే , నడిపిన ఉద్యమానికి మాలి, కున్బీల తర్వాత ఎక్కువగా ఆయనకు అండగా నిలబడిన వారు తెలుగువారు, వారిలో రామయ్య, వెంకయ్య, అయ్యవారు, జాయకరడి లింగూ లాంటి, అనేకమంది తెలుగువారు సత్యశోధకు సమాజ్ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. అదేవిధంగా "దీనబంధు" పత్రిక నిర్వహించడానికి ముద్రణా యంత్రాన్ని 1874 సంవత్సరంలో సమకూర్చినవారు మన తెలుగు వారే చాలామంది ఆదిలాబాద్ జిల్లా నుండి మరాఠీలో స్థిరపడిన వారు అనేక మంది తెలుగువారు ఉన్నారు, నిమ్న కులాల ప్రజల కోసం, అలాగే మహర్లు, మరియు మాంగ్ ల కోసం మహాత్మ ఫూలే దంపతులు సనాతన బ్రాహ్మణుల నుండి గణనీయమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. వారు సామాజిక యధాతథ స్థితిని దెబ్బతీస్తున్నారని వారిని నిందించారు అయినప్పటికీ ఫూలే మరియు సావిత్రిబాయి ఫూలే సామాజిక ఆర్థిక మరియు లింగ సమానత్వం కోసం తమ పనిని కొనసాగించుకుంటూ సమాజంలోకి వెళ్లారు. అదేవిధంగా బాల్యవివాహాలను వ్యతిరేకించారు. వితంతువులకు పునర్వివాహం చేసుకొనే హక్కును సమర్థించారు, దీనిని అగ్రవర్ణ హిందువులు తిరస్కరించారు. అదేవిధంగా ఫూలే దంపతులు గర్భవతులైన వితంతువుల కోసం మరి ముఖ్యంగా బ్రాహ్మణుల కోసం ఒక గృహాన్ని, అలాగే వారి పిల్లల సంక్షేమం కోసం ఒక అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించినారు. ఫూలే మరియు సావిత్రిబాయి ఫూలే వీరు ఇరువురు ఈ పిల్లలలో ఒకరిని దత్తత తీసుకున్నారు. 1873 వ సంవత్సరంలో సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, ఐక్యతను సాధించడానికి "సత్యశోధకు సమాజ్" అంటే సత్య అన్వేశుకుల సమాజం కోసం విలువలతో జీవిస్తారని సంస్కరణ సమాజాన్ని స్థాపించారు.సామాజిక సమానత్వమును ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు.శూద్రులను మరియు నిమ్న వారిని ఏకం చేసి వారందరినీ ఉన్నత స్థితికి తీసుకురావడం కొరకు మరియు కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక-ఆర్థిక అసమానతలను తొలగించడం సత్యశోధకు సమాజ్ యొక్క లక్ష్యం ఈ సమాజం విద్య యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పింది, అలాగే బ్రాహ్మణ పురోహితులు లేకుండా వివాహాలు చేసుకోవడానికి ప్రజలను ప్రోత్సహించింది. సామాజిక వర్గంతో సంబంధం లేకుండా సత్యశోధకు సమాజంలో చేరడానికి ఎవరికైనా స్వాగతం అని ఫూలే స్పష్టం చేశారు. బ్రాహ్మణ ఆధిపత్య కుల వ్యవస్థలో అణచివేతను పంచుకున్న ప్రజలను ఏకం చేయడం కోసం ఫూలే యొక్క ప్రాథమిక ఉద్దేశ్యాలలో ప్రధానమైనది. సత్యశోధకు సమాజంలో ప్రధానంగా గ్రామ నేతల కులాల వారు ఉన్నప్పటికీ, సభ్యులలో బ్రాహ్మణులు మరియు వివిధ మత సాంప్రదాయాలకు చెందిన వారు కూడా ఉన్నారు. ఫూలే తన వ్యక్తిగత ఆనాడు బావిని కూడా ప్రజలందరి ఉపయోగ కోసం తెరిచిఉంచారు, ఇది ఆయన స్వాగతానికి ఆనాటి సమాజంలో ప్రతీకగా నిలిచింది.

### మహాత్మ జ్యోతిబాఫూలే రచనలలో "గులాంగిరి" చారిత్రాత్మకమైన గ్రంథము

సామాజిక సమానత్వం స్వేచ్ఛ ఆత్మగౌరవం ఉద్యమాలకు ఆధ్యుడై ఐక్యమత్య సమాజం కోసం అనునిత్యం మహాత్మ జ్యోతిబాఫూలే శ్రమించాడు. స్త్రీ పురుష లింగ వివక్ష, కుల బానిసత్వం పై అలుపెరుగని పోరాటం చేసిన శిఖరం. సామాజిక రుగ్మతలను అసమానతులను నిర్మూలించడానికి "గులాంగిరి"ఒక చారిత్రాత్మకమైన రచన చేశారు అంటే బానిస బతుకులు, పూణే సత్యశోధక సమాజ నివేదిక, చత్రపతి శివాజీ, తృతీయరత్న,రాజ్ భోంస్లేయాంచ,విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజీ,మొదలైన రచనలు చేశారు. అదేవిధంగా వితంతు మహిళా అనాథ శిశువులకై "సేవాసదనం" స్థాపించారు. బహుజనుల సమాజాన్ని బానిసలు చేసిన దాస్య భావాల బోధకులను ఎదిరించి వర్ణ వ్యవస్థ పై తిరుగులేని బావుట ఎగరేసిన తిరుగుబాటుదారుడు. భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని శాస్త్రీయంగా రూపొందించిన తొలి దార్శనీకుడు మహాత్మ జ్యోతిబాఫూలే రైతుల , కార్మికుల సమస్యల కోసం బాధలు వివరించేందుకు 1877 వ సంవత్సరంలో సత్యశోధన సమాజం తరఫున "దీనబంధు" అనే పత్రికను స్థాపించాడు.1853 వ సంవత్సరంలో మహిళల కోసం, అనాథ శిశువుల కోసం అనేక సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. 1868 వ సంవత్సరంలో తన ఇంటి దగ్గర ఉన్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి అనుమతిచ్చారు. 1869 సంవత్సరంలో "పౌరోహిత్యం యొక్క బండారం" అనే పుస్తక రచన చేశాడు. 1880 వ సంవత్సరంలో భారత ట్రేడ్ యూనియన్ ఉద్యమ పితామహుడు లోఖాండేతో కలిసి రైతులను, కార్మికులను, తదితరులను సంఘటితం చేసేందుకు ప్రయత్నించాడు. 1873 వ సంవత్సరంలో గులాంగిరి (బానిసత్వం) అనే పుస్తకమును ప్రచురించాడు.

---

# ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

## జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం

విశాఖపట్నం, **ఏప్రిల్ 10ప్రజావినికిడి**



ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది.విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది.భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది.ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది.భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మోనాలిసా వివాహంపై 'పోక్సో' నీడ: చిక్కుల్లో భర్త ఫర్మాన్ ఖాన్!

కుంభమేళాలో పూసలు అమ్ముకుంటూ తన సహజ సిద్ధమైన అందంతో ఓవర్‌నైట్ లో సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారిన మోనాలిసా జీవితం ఇప్పుడు ఊహించని మలుపులు తిరుగుతోంది. ప్రేమ వివాహం, లవ్ జిహాద్ ఆరోపణల పర్వం దాటి ఇప్పుడు ఈ వ్యవహారం పోక్సో కేసు వరకు వెళ్లడం సంచలనంగా మారింది.నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ జరిపిన తాజా విచారణలో మోనాలిసా వివాహ సమయానికి మైనర్ అని తేలడం ఇప్పుడు ప్రధాన మలుపు. చట్టపరంగా పెళ్లికి కావాల్సిన వయసు లేకపోవడంతో, ఆమెను వివాహం చేసుకున్న ఫర్మాన్ ఖాన్‌పై తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు తెలుస్తోంది.కేరళలో



జరిగిన వీరి వివాహాన్ని దర్శకుడు సనోజ్ మిశ్రా 'లవ్ జిహాద్'గా అభివర్ణించగా, దానికి ప్రతిగా మోనాలిసా ఆయనపై లైంగిక దాడి ఆరోపణలు చేయడం అప్పట్లో పెద్ద దుమారం రేపింది. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన మైనర్ అంశం కారణంగా, ఫర్మాన్ ఖాన్ జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు ప్రేమికులుగా సోషల్ మీడియాలో మెరిసిన ఈ జంట, ఇప్పుడు చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.

మోనాలిసా వయసు విషయంలో ప్రభుత్వం దగ్గర ఉన్న ఆధారాలు నిజమేనా? లేక దీని వెనుక ఏదైనా రాజకీయ లేదా సామాజిక కుట్ర ఉందా? అని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు రకరకాలుగా చర్చించుకుంటున్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

**హైదరాబాద్, ఏప్రిల్ 10ప్రజావినికిడి**

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల



రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు.

మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి

**ఏప్రిల్ 10ప్రజావినికిడి**

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్దత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ




నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా

చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్తపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్ములాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి. ఈ విషయంపైనా ఇటీవల పలువురు ప్రముఖులు చర్చ లేవనెత్తారు. రాజకీయ పార్టీలు దూరదృష్టితో ఆలోచిస్తే..ఇదేమంత పెద్ద సమస్య కాబోదు.

# హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

## ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం/విజయవాడ, ఏప్రిల్ 10ప్రజావినికిడి**



హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్‌లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఫ్లై 91 సంస్థ తన టికెట్ ధరలను ఇతర విమాన సంస్థలతో పోలిస్తే అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థ గోవా కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల అటు విజయవాడ ప్రాంత ప్రజలకు, ఇటు హైదరాబాద్ ప్రజలకు రవాణా పరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి. ఈ విమాన సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల రోడ్డు ప్రయాణంపై ఒత్తిడి తగ్గనుందని భావిస్తున్నారు.

# హరివంశ్ నారాయణ సింగ్ కు మరో ఛాన్స్

## రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం -మరోమారు డిప్యూటి చైర్మన్ అయ్యే అవకాశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10ప్రజావినికిడి**



రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరఫున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ చైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ చైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# పోలీసుల కిరాతక చర్యలకు ఓ హెచ్చరిక

## తమిళనాడు మధురై కోర్టు తీర్పుపై సర్వత్రా చర్చ

## పోలీసులపై పనిభారం తగ్గించాలని సూచనలు



**విజయవాడ ఏప్రిల్ 10ప్రజావినికిడి** ఆరేళ్ళ క్రితం తమిళనాడులో జరిగిన 'లాకప్ డెత్' కేసులో ట్రయల్ కోర్టు విచారణ ముగిసి తొమ్మిది మంది పోలీసులను ముద్దాయిలుగా ఖరారు చేస్తూ వారందరికీ మరణ శిక్ష విధించడం సంచలనం కలిగించింది. ఈ తీర్పుపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది. పోలీసుల అతిపై కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే స్టేషన్‌లో టార్చర్ పెట్టే వారికి ఈ కేసు ఓ హెచ్చరికగా సూచిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళితే...కరోనా సమయంలో సదరు లాక్‌డౌన్ నిబంధనల్ని అతిక్రమించారన్న కారణంతో చిరు వ్యాపారులైన తండ్రీకొడుకులను అరెస్ట్ చేశారు. వారిని ఆ రాత్రంతా చిత్రహింసలకు గురిచేయగా ప్రాణాలు కోల్పోయారు. కస్టడీ లోకి తీసుకున్న ఆరోగ్యవంతులైన ఇద్దరు పౌరులు ఒక్క రోజులోనే అనారోగ్యంతో మరణించడానికి పోలీసులు పెట్టిన చిత్రవధ ఏకైక కారణం అన్నది తేలిపోయింది. ఆ దుర్మార్గపు చర్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, ఆందోళన నింపగా మద్రాస్ హైకోర్టు సుమోటోగా కేసుని స్వీకరించి?సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఫలితంగా పోలీసుల నేరం నిరూపణ అయ్యింది. బాధాకరమైన విషయమేమిటంటే ఆ మృతులిద్దరూ కరోనా లాక్‌డౌన్ నిబంధనల్ని కూడా అతిక్రమించలేదని. అది కూడా తప్పుడు బనాయింపు అని. ఆ సంఘటనకి బాధ్యులైన 9 మంది పోలీసు అధికారులకూ నేడు కోర్టు మరణ శిక్ష విధించడం సరైన తీర్పు. ఇంకా పైకోర్టులో అప్పీళ్లు, న్యాయ పక్రియలు పూర్తయ్యి అంతిమ తీర్పు రావడం ఎలాఉన్నా ప్రస్తుతానికి బాధిత కుటుంబాలకు ఊరట. అధికారాన్ని అడ్డుపెట్టుకుని,చేయగూడని పనులు చేసే అధికారులకు ఇది ఒక హెచ్చరిక. ఇదే సమయంలో దేశం పోలీసు సంస్కరణల దిశగా ఆలోచించాలి. వారు ఎదుర్కొంటున్న విపరీత పని ఒత్తిడి సమస్య, సిబ్బంది లేమి, దర్యాప్తు, శాంతి భద్రతలను వేర్వేరుగా నిర్వహించే యంత్రాంగం లాంటివి తీర్చుతూనే, తప్పుడు పనులు చేసే అధికారుల్ని వెంటనే కఠినంగా శిక్షించే ఏర్పాట్లు ఉండాలని అంటున్నారు. సమాజానికి అప్పుడే శాంతిభద్రతలకు భరోసా ఉంటుందని భావిస్తున్నారు.

# కాలిన నోట్ల కట్ట ల వ్యవహారం

## పదవికి రాజీనామా చేసిన జస్టిస్ యశ్వంత్ వర్మ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 10ప్రజావినికిడి**




అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఢిల్లీలోనితన నివాసంలో కాలిన నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆయనను తొలగించేందుకు అభిశంసన పక్రియకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. గతేడాది మార్చి 14న ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్న సమయంలో జస్టిస్ వర్మ నివాసంలో భారీగా నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీని ఫలితంగా 2025 జులైలో లోక్‌సభలో 145 మంది, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఆయనపై అభిశంసన తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటును జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, ఆయన పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. అంతకుముందు సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేసినా ఆయనకు చుక్కెదురైన విషయం తెలిసిందే. దీంతో ఇక లాభం లేదనుకుని ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

---------------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# ధోనినే నా రోల్ మోడల్'..

## ● ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్ కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు. అయితే తన ప్రతిభను గుర్తించిన లక్నో స్కౌట్స్, అతనికి ట్రయల్స్‌లో అవకాశం ఇచ్చారు. అక్కడ తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో మెప్పించిన ముకుల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన సత్తా చాటుతున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌తో ముకుల్ చౌదరి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. రిషభ్ పంత్ నేతృత్వంలోని లక్నో జట్టుకు ఇతను ఒక ప్రధాన అస్త్రంగా మారాడు. తన తండ్రి సరిహద్దులో దేశాన్ని రక్షిస్తే, తాను మైదానంలో పరుగుల వర్షం కురిపించి తండ్రి పేరు నిలబెడుతున్నానని ముకుల్ చెప్పిన మాటలు అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మరిన్ని మ్యాచుల్లో ముకుల్ ఇలాగే రాణించి భారత జట్టులోకి రావాలని ఆశిద్దాం.

# ఈజీగా కోల్‌కతా ప్లేఆఫ్స్ చేరే ఛాన్స్..



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రెండు బలమైన జట్లు అయిన కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్ వరుస ఓటములతో సతమతమవుతున్నాయి. కోల్‌కతా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో కేవలం ఒక పాయింట్‌తో తొమ్మిదో స్థానంలో ఉంది. జట్టు ప్రదర్శన అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, రాబోయే మ్యాచ్‌ల్లో పుంజుకుంటే అద్భుతాలు చేసే అవకాశం ఉంది. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన పోరులో కోల్‌కతా విజయం అంచు వరకు వెళ్లి బోల్తా పడింది. గెలిచే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను ముకుల్ చౌదరి అద్భుత ప్రదర్శనతో కేకేఆర్ చేతుల నుంచి లాగేసుకున్నాడు. ఈ మూడు వికెట్ల తేడాతో వచ్చిన ఓటమి ఆ జట్టు ప్లేఆఫ్ అవకాశాలను మరింత సంక్లిష్టంగా మార్చింది. ప్రస్తుతం కోల్ కతా జట్టు ఖాతాలో 10 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు ఆడాలి. కోల్ కతా ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలంటే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కనీసం 8 మ్యాచ్‌లలో ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది.



# తమ్ముడికి హ్యాండిచ్చిన సారా టెండూల్కర్..




భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ లక్నోలో సందడి చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్ కోసం ఆమె లక్నోకు వచ్చినట్లు తెలుస్తోంది. లక్నో ఎయిర్‌పోర్ట్‌లో సారా టెండూల్కర్‌ను చూసిన మీడియా ప్రతినిధులు.. ఎవరికి సపోర్ట్ చేస్తారంటూ ఆమెను ప్రశ్నించారు. గుజరాత్ టైటాన్స్ జట్టుకా..? లేక తన తమ్ముడు అర్జున్ టెండూల్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు మద్దతు తెలుపుతారా? అని ప్రశ్నించారు. సారా టెండూల్కర్ మాత్రం సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వారికి దూరంగా వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. తన ప్రియుడు శుభ్‌మన్ గిల్ కోసమే సారా టెండూల్కర్ లక్నోకు వచ్చిందని, గుజరాత్ టైటాన్స్‌కే మద్దతు తెలుపుతుందని కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు జట్టు అయిన లక్నో సూపర్ జెయింట్స్‌కు సపోర్ట్ చేసేందుకు అతను ఏమైనా తుది జట్టులో ఆడుతాడా? అని ప్రశ్నిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్‌కు మద్దతు తెలిపేందుకే సారా లక్నోకు వచ్చిందని, లేకుంటే తన తమ్ముడు ప్రాతినిధ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు మద్దతు తెలుపుతానని మీడియాకు తెలిపేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఏది ఏమైనా సొంత తమ్ముడికి సారా టెండూల్కర్ షాకిచ్చిందని, తమ్ముడు అర్జున్ టెండూల్కర్ కంటే ప్రియుడు శుభ్‌మన్ గిల్ ఎక్కువయ్యాడని కామెంట్ చేస్తున్నారు. సారా టెండూల్కర్, శుభ్‌మన్ గిల్ పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ తమ ప్రేమ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ వార్తలను కూడా ఖండించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన లక్నో ఆదివారం సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. శుక్రవారం సారా టెండూల్కర్ లక్నో ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో ఈ మ్యాచ్ కోసమే సారా వచ్చిందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆమె రాకపై ఎలాంటి క్లారిటీ లేదు. బహుషా అర్జున్ సతీమణి, తన మరదలుకు తోడుగా వచ్చి ఉంటుందని, అనవసర పుకార్లు పుట్టించవద్దని సచిన్ ఫ్యాన్స్ కోరుతున్నారు.

# ఆర్సీబీకి కొత్త రోల్ మోడల్ వైభవ్ సూర్యవంశీ!

వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు. 2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.




# అరుంధతి చౌదరికి స్వర్ణం

భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్త్? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది. అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రభాస్ లెజెండ్

## దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు



బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# కథనంలో కొత్తదనం

## డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి



(కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్థం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది.హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన
జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

--------



# దళపతి విజయ్ చివరి సినిమాకు షాక్..

# 'జన నాయగన్' సీన్స్ లీక్!

దళపతి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'కు భారీ షాక్ తగిలింది. ఈ సినిమాకు సంబంధించిన 5 నిమిషాల నిడివి గల ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయింది. టైటిల్ క్రెడిట్స్, విజయ్ ఇంట్రడక్షన్ సీన్‌తో కూడిన ఈ వీడియో వేగంగా వ్యాపిస్తుండటంతో చిత్రబృందం, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

ఈ వీడియో లీక్ కావడం వెనుక కుట్ర కోణం ఉందని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. దీన్ని ఎవరూ షేర్ చేయవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎడిట్ టేబుల్ నుంచే ఈ వీడియో బయటకు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంటనే రంగంలోకి దిగి, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి లీకైన వీడియోలను తొలగించే చర్యలు ప్రారంభించింది.వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9నే విడుదల కావాల్సి ఉండగా, కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) అభ్యంతరం తెలపడంతో వాయిదా పడింది. నెల రోజుల న్యాయపోరాటం తర్వాత, మేకర్స్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపారు. విజయ్ 'తమిళగ వెట్రి కళగం' (ుఎఖ) పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాకే ఈ చిత్రానికి సెన్సార్ క్లియరెన్స్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ మీనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613